ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 02-10.2025 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ ప్రజలు సంవత్సరానికి కనీసం ఐదు వేల రూపాయల విలువైన ఖాదీ ఉత్పత్తులు కొనుగోలు చేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు

2. మహాత్మాగాంధీ, జయంతి సందర్భంగా ఈరోజు హైదరాబాద్ లంగర్ హౌస్ వద్దగల బాపూఘాట్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ , ముఖ్యమంత్రి ఘనంగా నివాళులర్పించారు.

3. రాష్ట్రవ్యాప్తంగా విజయదశమి పర్వదినాన్ని జరుపుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డి పల్లిలో విజయదశమి ఉత్సవాలలో పాల్గొన్నారు.

4. నల్లగొండ జిల్లా, దేవరచర్ల గ్రామం డిండి వాగులో ఈతకు వెళ్లి గల్లంతైన ముగ్గురిలో ఇద్దరు మరణించారు. మరొకరి కోసం గాలింపు చేపట్టారు.

**AMITH SHAH...**

దేశ ప్రజలు సంవత్సరానికి కనీసం ఐదు వేల రూపాయల విలువైన ఖాదీ ఉత్పత్తులు కొనుగోలు చేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఇలాంటి చర్య లక్షలాది మందికి ఉపాధి కల్పించి , వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆయన అన్నారు. ఈరోజు ఢిల్లీలో ఖాదీ ఉత్పత్తులపై దేశవ్యాప్త రాయితీ అమ్మకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడారు. గత పదకొండు సంవత్సరాల్లో ఖాదీ, గ్రామీణ పరిశ్రమ ఉత్పత్తుల అమ్మకాలు ఐదు రెట్లు పెరిగాయని , 33 వేల కోట్ల

రూపాయల నుంచి 1 లక్ష 70 వేల కోట్ల రూపాయలకు పైగా పెరిగాయని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా స్వదేశీ భావనను ప్రోత్సహించి , దాన్ని ఆర్థికాభివృద్ధితో అనుసంధానించేలా ప్రజలకు ప్రేరణనిచ్చారని ఆయన పేర్కొన్నారు.

NSD

**GANDHI JAYANTHI:**

రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు మహాత్మాగాంధీ , లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు జరిగాయి. హైదరాబాద్ లంగర్ హౌస్ బాపూఘాట్ లో జరిగిన మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహాత్మాగాంధీకి ఘనంగా నివాళులర్పించారు. వివిధ జిల్లాలలోనూ మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

మహాత్మాగాంధీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని వారి అడుగుజాడల్లో నవడమే మహత్మునికి ఇచ్చే అసలైన నివాళి అని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ రాందాస్ చౌరస్తాలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని అదనపు కలెక్టర్ నగేష్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఇతర శాఖల అధికారులతో కలిసి కలెక్టర్, గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నిర్మల్ లో ఈరోజు గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు పాలనాధికారి ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ గాంధీజీ జీవితాన్ని అందరం స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లాలో మహాత్మాగాంధీ , లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి కార్యక్రమాలు జరిగాయి. బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, బిజెపి నాయకులు ఈరోజు గద్వాల పట్టణంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలకు పూలమాల

వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావ్ , జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు డి. నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

యాడ్ గాంధీజీ...

మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని , వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా , వేములవాడ పట్టణంలో జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలో జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ , బిజెపి నాయకులు పాల్గొన్నారు.

Ptc, మెదక్, నిర్మల్, గద్వాల్, సిరిసిల్ల

విజయదశమి.....

చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈరోజు విజయదశమి పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్నారు. విజయదశమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి సందర్భంగా వివిధ ఆలయాలలో అమ్మవారు రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అలంపురం జోగులాంబ , వరంగల్ భద్రకాళి , వేములవాడ రాజరాజేశ్వరి ఆలయాలలో అమ్మవారి దర్శనానికి ఈ వేకువ జాము నుంచే భక్తులు బారులుతీరారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు తన స్వగ్రామం నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లి లో విజయదశమి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఇవాళ మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లోశ కొండారెడ్డిపల్లికి చేరుకున్న ముఖ్యమంత్రికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయంలో ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇవాళ సాయంత్రం గ్రామంలో జరిగే శమీ పూజ , దసరా

ఉత్సవాల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం రాత్రి కి కొండారెడ్డిపల్లి నుంచి కొండగల్ కు వెళ్తారు.

విజయదశమిని పురస్కరించుకొని ఆసిఫాబాద్ జిల్లాలో ఆయుధ పూజలు నిర్వహించారు. ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ , ఏఎస్పి చిత్తరంజన్ తో కలిసి ఆయుధ పూజ, జమ్మి చెట్టు పూజ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు , బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం , డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ వాహన పూజల్లో పాల్గొన్నారు. అనంతరం పోలీస్ అధికారులు , సిబ్బంది అలాయ్ బలయ్ నిర్వహించి, విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

Add విజయదశమి..

విజయదశమి పర్వదినాన్ని ఈరోజు జనగామ జిల్లా వ్యాప్తంగా ప్రజలంతా అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటున్నారు. ఉదయం నుంచే ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనగామ బతుకమ్మ కుంటలో పది తలల రావణాసురుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. రాత్రి 8 గంటలకు రావణాసుర దహనానికి ఏర్పాట్లు చేస్తున్నారు. జమ్మి పూజ నిర్వహించి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు.

-పిటిసి, నాగర్ కర్నూల్, ఆసిఫాబాద్, జనగామ

**KISAN SAMMAN - SOUND BYTE**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా వచ్చే డబ్బులు తనకు పంట పెట్టుబడిగా ఉపయోగపడుతున్నాయని , రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన లబ్ధిదారు బోరుగాయ భూమయ్య చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ.......

**BYTE BY BHUMAIAH**

Ptc, Rajanna Sirisilla

వాగులో ఈతకు వెళ్లి ఇద్దరి మృతి:

నల్లగొండ జిల్లా చందంపేట మండలం దేవరచర్ల గ్రామ పరిధిలోని డిండి వాగులో పడి ఇద్దరు మరణించారు. ఆంధ్రప్రదేశ్ లోని తెనాలి నుండి పండగకు బంధువుల ఇంటికి వచ్చిన ముగ్గురు వ్యక్తులు సమీపంలోని డిండి వాగుకు ఈతకు వెళ్లారు.. అందులో ప్రమాదవశాత్తూ 10 సంవత్సరాల బాలుడు నీటిలో కొట్టుకు పోతుండగా కాపాడబోయి ఇద్దరు యువకులు మృతి చెందారు. మృతి చెందిన వారిలో ఎంబీబీఎస్ విద్యార్థి రాము తో పాటు, గోపి అనే మరో యువకుడు ఉన్నారు. స్థానికుల సహాయంతో వీరిద్దరి మృత దేహాలు వెలికి తీయగా , కొట్టుకుపోయిన బాలుడి ఆచూకీ లభ్యం కాలేదు.. సంఘటనపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.ఆచూకీ తెలియని బాలుడి కోసం గాలింపు చేపట్టారు.

-పిటిసి, నల్లగొండ

***SWACHHTA HI SEVA – 2025* CAMPAIGN.**

దక్షిణ మధ్య రైల్వే గత నెల 17న ప్రారంభించిన , స్వచ్ఛతా హీ సేవ - 2025 ప్రచార కార్యక్రమం ఈరోజు ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా , దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ , కాచిగూడ రైల్వే స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో అధికారులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్ , డిఆర్ఎం సంతోష్ కుమార్ వర్మతో కలిసి ఆయన , శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని రైల్వేస్టేషన్‌ను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సఫాయి మిత్రలను సత్కరించి , విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిశుభ్రతపై ఉద్యోగులు ప్రదర్శించిన వీధి నాటకం అందరినీ ఆకట్టుకుంది. స్వచ్ఛత కేవలం ఒక రోజు కార్యక్రమం కాదని , ఇది నిత్యం పాటించాల్సిన విధి అని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీవాస్తవ అన్నారు. రైల్వే ఉద్యోగులు, ప్రజలు స్వచ్ఛ భారత్ మిషన్‌లో చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు.

అలాగే, ఈరోజు నుండి ఈనెల 15వ తేదీ వరకు స్వచ్ఛత పఖ్వాడా నిర్వహించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది.

Ptc, Hyd

**<u>ఆర్.ఎస్.ఎస్.....</u>**

దేశ సమగ్రత ఐక్యత కోసం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పాలమూరు జిల్లా సంఘ చాలక్ వసంతం వెంకటేష్ పిలుపునిచ్చారు... నారాయణపేట జిల్లా మక్తల్ లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వసంతం వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

-పిటిసి, మహబూబ్ నగర్

**<u>వాతావరణం..</u>**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం , వాయుగుండంగా మారినట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో తెలంగాణలోని అన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేస్తున్నట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈరోజు , రేపు తెలంగాణలో ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

ప్రెస్ నోట్

స్థానిక సంస్థలు.....

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో రాజన్న సరిసిల్ల జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని, జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం.హరిత కోరారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల